ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.4, కనిష్ఠం 24.2



నేడు పంటలను పరిశీలించనున్న శాస్త్రవేత్తలు

బీర్కూర్, ఏప్రిల్ 11: మన గ్రోమోర్ కేంద్రంపై చర్యలు తీసుకోవాలంటూ వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీసులకు రైతులు ఫిర్యాదు చేశారు. మన గ్రోమోర్‌లో వరి విత్తనాలు కొనుగోలు చేసి పంటలు పండించి నష్టపోయిన రైతుల పంట పొలాలను శుక్రవారం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పరిశీలించనున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారిణి కమల తెలిపారు. జగిత్యాల పొలాస, పెద్దపల్లి, రుద్రూరు వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం, ఏడీఏ వీరస్వామి శుక్రవారం ఉదయం బీర్కూర్‌కు విచ్చేసి పంటలను పరిశీలిస్తారని శాంపిళ్లను సేకరిస్తారని ఆమె చెప్పారు.



పోలీసుల డేగకన్ను!



- జిల్లాలో ఎక్కడికక్కడ తనిఖీలు
- పార్లమెంట్ ఎన్నికల వేళ ఈసీ నిఘా
- ఇప్పటి వరకు రూ.51లక్షలకు పైగా నగదు సీజ్
- ప్రభుత్వ ఉద్యోగులు ప్రచారంలో పాల్గొన్నా.. మద్దతు పలికినా వేటే!
- సోషల్ మీడియాలో పోస్టింగ్‌లపై ప్రత్యేక నజర్
- ఇప్పటికే ఉద్యోగులకు హెచ్చరికలు జారీ చేసిన కలెక్టర్

కామారెడ్డి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల కమిషన్ సూచనలు జిల్లా ఉన్నతాధికారులు పక్కాగా అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పార్టీలకు సంబంధించిన ప్రచార హోర్డింగ్‌లు, ఫ్లెక్సీల తొలగింపుతో పాటు పార్టీలకు చెందిన నేతల విగ్రహాలకు ముసుగులు తొడుగుతూ ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. జిల్లాలోని నలు మూలలతో పాటు అంత ర్గత రోడ్లలో చెక్‌పోస్టు లు ఏర్పాటు చేసి పోలీసు యంత్రాంగం ఎక్కడికక్కడ వాహనాల తనిఖీలు చేపడుతూ రూ.50వేలకు మించి డబ్బులు తీసుకెళ్తున్న వారిని గుర్తించి డబ్బులను సీజ్ చేసి తగిన ఆధారాలు చూపించాలని పేర్కొంటున్నారు. ఆయా మండలాల్లో అక్రమ మద్యం నిల్వ చేస్తున్నా.. లేదంటే బెల్ట్ దందాను కొనసాగిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతూ కేసులు నమోదు చేస్తున్నారు. ఎక్కడైన ప్రభుత్వ ఉద్యోగుల పనితీరుపై విమర్శలు వెలువడితే వారిపై వేటు వేసేందుకు సైతం ఈసీ నిఘా పెట్టిందనే వాదనలు అధికార వర్గాల నుంచి వినిపిస్తోంది. అయితే గతంలో పలు పార్టీలతో అంటకాగిన ప్రభుత్వ ఉద్యోగుల కదలికలపై ఆరా తీస్తున్నట్లు వారి ప్రవర్తనతీరు, సోషల్ మీడియాలో వారి పోస్టింగ్‌లపై గట్టి నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. ఎక్కడ నిబంధనలను అతిక్రమించినా శాఖాపరమైన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సైతం ఉద్యోగులకు పార్టీల ప్రచారాలకు, సోషల్ మీడియాలో మద్దతుగా పోస్టింగ్‌లకు దూరంగా ఉండాలని సూచనలు సైతం జారీ చేశారు.

రూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్

ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల నియమావళిని జిల్లా అధికారులు పక్కాగా అమలు చేస్తున్నారు. సాధారణ వ్యక్తుల నుంచి ఆయా పార్టీల నాయకులు సైతం రూ.50వేలకు మించి వ్యాపార నిమిత్తం, ఆసుపత్రి అవసరాల, శుభకార్యాల నిమిత్తం తీసుకెళ్లాల్సి వస్తే పత్రాలు చూపాలని పోలీసులు సూచనలు చేస్తున్నారు. బ్యాంక్ నుంచి విత్‌డ్రా చేసిన రశీదు, ఏటీఎం నుంచి డబ్బులు తీసినప్పుడు వెలువడే స్లిప్ ఇతరుల నుంచి అప్పుగా తీసుకుంటే అందుకు సంబంధించిన పత్రాన్ని అధికారులకు చూపించాల్సి ఉంటుంది. చెక్‌పోస్టుల వద్ద ఇతర తనిఖీలలో ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తే పట్టుబడిన సొమ్మును రెవెన్యూ అధికారులతో కలిసి జిల్లా ఖజానా శాఖాధికారులకు అప్పగిస్తున్నారు. కాగా నిజాంసాగర్ మండలంలోని బ్రహ్మణపల్లిలో వారం రోజుల వ్యవధిలో 7లక్షల 45వేల వరకు పోలీసులు సీజ్ చేశారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా రూ.51లక్షలకు పైగా నగదును సీజ్ చేసినట్లు ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

ఉద్యోగులు ప్రచారంలో పాల్గొన్నా.. మద్దతు పలికినా వేటే..!

ప్రభుత్వ ఉద్యోగులు తమను ఎవరూ గమనించడం లేదనుకుని ఎవరి సభలోనైన లేదా సమావేశంలోనైన పాల్గొంటే వేటు పడినట్టే. దానికి సంబంధించి వీడియో లేదా ఫొటోలు ఎన్నికల అధికారులకు అందినా, సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన జరగాల్సిన నష్టం జరుగుతోంది. నిరంతరం నిఘా ఉంటున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసే సభలు, సమావేశాలకు హాజరుకాకపోవడమే ఉత్తమమని ఉన్నతాధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలో విధులకు ఎగనామం పెడుతూ పలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం, సంఘాల పేర్లు చెబుతూ నాయకులతో గత కొన్ని సంవత్సరాలుగా కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు ఆయా విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు అంటకాగి తిరుగుతున్న వారిని ఉన్నతాధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్ని విమర్శలు వచ్చినా ఆ ఉద్యోగులను కట్టడి చేయడంలో ఉన్నతాధికారులు విఫలమవుతునే వచ్చారు. అయితే ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న, ప్రచారంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన, సోషల్ మీడియాలో ఆయా పార్టీలకు అనుకూలంగా పోస్టింగ్‌లు చేసినా ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఎన్నికల అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు పార్టీలతో అంటకాగిన ప్రభుత్వ ఉద్యోగుల కదలికలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో మాదిరి తమను ఎవరు ఏం చేయలేరనే భావనతో వ్యవహరిస్తున్న వారిపై ఎన్నికల వేళ కొరడా ఝులిపించే అవకాశాలు లేకపోలేదు.


షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోలీసుల నజర్

ఎన్నికలొస్తే రెవెన్యూ, పోలీసు అధికారులకు రెగ్యులర్ విధులకంటే కాస్తంత ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటూ విధులను చేయాల్సి వస్తోంది. ఎన్నికల కమిషన్ చేతిలోకి సర్వాధికారాలు వెళ్లడంతో పక్కా వ్యూహంతో ముందుకెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎక్కడ ఏ చిన్న పొరపాటు చోటుచేసుకున్నా వారి ఉద్యోగానికి వేటు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇప్పటికే జిల్లాలోని నలుమూలల చెక్‌పోస్టుల ఏర్పాటుతో పాటు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టినిఘాను ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులతో కలిసి ప్రతి రోజూ వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. రౌడీషీటర్ల కదలికలు గత కొంతకాలంగా వారి ప్రవర్తన తీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా అక్రమ మద్యం నిల్వ ఉంచిన వారిని గుర్తించి వారి వద్ద ఉన్న మద్యాన్ని సీజ్ చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లో ఈ తరహా దాడులు చేయడంతో పలుచోట్ల బెల్ట్ దుకాణాల నిర్వాహకులు కొన్ని రోజులు దందాకు విరామం ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.



బ్రాహ్మణపల్లి వద్ద డబ్బులను పట్టుకున్న పోలీసులు

ఘనంగా రంజాన్



కామారెడ్డిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కామారెడ్డి టౌన్/భిక్కనూరు, ఏప్రిల్ 11: ముస్లిం సోదరులు జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగల్లో రంజాన్ పండుగ ముఖ్యమైందని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజిబొద్దీన్, ఆయా మసీదుల మత పెద్దలు, ఆయా పార్టీల నాయకులు అన్నారు. గురువా రం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద గల ఈద్గా మైదా నంలో, ఆయా మసీదుల్లో పెద్ద ఎత్తున ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజిబొద్దీన్‌కు శుభాకాంక్షలు తెలుపగా, షబ్బీర్‌అలీ సోదరుడు నయీంకు కాంగ్రెస్ కౌన్సిలర్‌లు, నాయకులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన ధర్మాలకు పవిత్రమాసం రంజాన్ పండుగ అని అన్నారు. భక్తి, విశ్వాసాలకు కఠిన ఉపవాస దీక్ష లకు నెలవైన ఈ పండుగ ముస్లింలలో అంచెలంచెల భక్తి భావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నారు. జక్కత్, ఫిత్రు వంటి దానధర్మాలకు ప్రతీకగా భావించే ముస్లిం సోదరులు రంజాన్ నెల మాసం ఉపవాస దీక్షలతో ప్రత్యేక ప్రార్థనలతో గడుపుతారన్నారు. ఉపవా సాలు ముగిసిన తరువాత షవ్వాల్, చంద్రదర్శనం అనంతరం రంజాన్ పండుగను జరుపుకుంటారన్నారు. ఆకాశాన నెలవంక కనబడగానే నెల రోజుల ఉపవాస దీక్ష ముగించడం జరుగు తుందన్నారు. పేద ముస్లిం మొదలుకొని ధనిక ముస్లింల వరకు కూడా ఈ నెల రోజుల్లో తమకు ఉన్న దాంట్లో దాన ధర్మాలు చేయడం జరుగుతుందన్నారు. దానధర్మాల ద్వారా జీవితాన్ని సార్థకం చేసుకుంటారన్నారు. స్వశక్తిపై నిలబడుతూ పరోపాకారం చేస్తూ సమాజంతో పాటు సాగిపోవాలనే భావం ఈ పండుగలో కలుగుతు ందన్నారు. పండుగ నాడు పేదలు కూడా సంతోషంగా గడపాలనే భావంతో పాటు సమాజంలో భక్తి ప్రవత్తులు, శ్రద్ధా శక్తులను, ధార్మికతను ఈ రంజాన్ నెల పెంపొందిస్తుందన్నారు. ఉపవాసం అనేది పేదవారు ఆకలితో అలమటిస్తూ జీవించే వారి కష్టాలు తెలుసుకోవడానికి మనం ఉపవాసం ఉంటే తిండిలేని వారు ఎలా ఆకలితో అలమటిస్తున్నారో మనకు తెలిసి వచ్చి మనలో దానగుణం పెరుగుతుందని అన్నారు. భిక్క నూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీని హైదరాబాద్‌లో తన నివాసంలో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



షబ్బీర్‌అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న భిక్కనూరు వాసులు



ముజిబొద్దీన్‌కు శుభాకాంక్షలను తెలుపుతున్న గంప గోవర్ధన్

నకిలీ విత్తనాలు విక్రయించే కంపెనీల భరతం పడతాం

- రాష్ట్ర కిసాన్ కేత్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి

బీర్కూర్, ఏప్రిల్ 11: రైతులకు నాసిరకం, నకిలీ విత్తనాలు విక్రయించే కంపెనీల భరతం పడతామని, అలాంటి విత్తన కంపెనీలపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని రాష్ట్ర కిసాన్ కేత్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన బీర్కూర్ మండల కేంద్రానికి విచ్చేశారు. కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి నాసిరకం విత్తనాలతో పంట నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. బీర్కూర్‌లో గ్రోమోర్ కేంద్రంలో స్థానిక రైతులు వరి విత్తనాలు కొనుగోలు చేసి పంటలను సాగు చేశారన్నారు. 120 రోజుల్లో కోతకు రావాల్సిన పంట 130 రోజులు గడిచినా రాలేదన్నారు. కొంత మేరా పండిన వరి గింజ సరిగ్గా నిండుకోలేదన్నారు. ఎకరానికి మూడు, నాలుగు క్వింటాళ్ల కంటే ఎక్కువ దిగుబడి రాదన్నారు. రైతులు గంగా కావేరి విత్తనాలు అడిగితే గ్రోమోర్ కేంద్రం సిబ్బంది రైతులకు కేకే కావేరి విత్తనాలు అంటగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని నాసిరకం విత్తనాలు రైతులకు అంటగడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయించే దుకాణాలు, కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటనలు పరిశీలించిన అనంతరం గ్రోమోర్, సదరు విత్తన కంపెనీపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు పంట నష్ట పరిహారం ఇప్పిస్తామని హామీనిచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు, దివిటి శ్రీనివాస్, యమ రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే

- కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 11: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. గురువారం ఆయన జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను విద్యావంతులుగా చేయడానికి ఆయన ఎంతగానో కృషి చేశారని అన్నారు. విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి బహుజనులకు విద్యను అందజేశారన్నారు. ఆయన అందించిన స్ఫూర్తితోనే రాష్ట్రంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు ఇప్పుడు విద్యార్థులకు చదువులను అందించే దేవాలయాలుగా మారాయని తెలిపారు. ఆయన భార్య సైతం విద్యకు పెద్దపీట వేసి విద్యా బుద్దులు నేర్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దేశానికి దశా దిశ నిర్దేశించి అనేక సంవత్సరాలుగా భార్యాభర్తలు ఇద్దరు చదువు చెబుతూ అట్టడుగువర్గాల ప్రజలకు విద్యను నేర్పి చైతన్యవంతం చేసిన చరిత్ర జ్యోతిబా పూలేది అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. విద్యతోనే అసమానతలు దూరమవుతాయని అందుకోసం ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని అన్నారు. ముఖ్యంగా బాలికలను తప్పనిసరిగా డిగ్రీ వరకు చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ఆస్తుల కన్న ముఖ్యమైనది చదువని గుర్తించాలని తెలిపారు. ఈ సందర్భంగా బాన్సువాడ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు, కామారెడ్డి జ్యోతిబా పూలే జూనియర్ కళాశాల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి యాదగిరి, చక్రధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం ఆలయాన్ని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది సందర్భంగా మండల కేంద్రంలో మూడు రోజులుగా జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని ముస్లిం సోదరులతో కలిసి వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ సభ్యుడు షాహెద్ పాషా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, మండల రైతు నాయకుడు బొల్లు నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు

- ధాన్యం కొనుగోళ్లను ఇప్పటి వరకు చేపట్టలేదు
- ఇచ్చిన హామీ ప్రకారం బోనస్ ఇవ్వడం లేదు
- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపణ

నిజామాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని కొనడం లేదని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. గురువారం రాత్రి ఆయన నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం కొనకపోవడం వల్ల రైతులకు మద్దతు ధర రావడం లేదన్నారు. గ్రామాల్లో రైతులు వరి కోసి కుప్పలను రోడ్లపైనే ఉంచారన్నారు. కొనుగోలు వేగవంతం చేయకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లాలో వరికోతలు ప్రారంభమై ఇరవై రోజులవుతున్నా ఇప్పటి వరకు ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నారన్నారు. వ్యాపారులు, దళారులు క్వింటాలు రూ.1800లకే కొనుగోలు చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం శ్రద్ధ లేదని వారి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతోపాటు ఇప్పటికీ రైస్‌మిల్లులకు అలాట్‌మెంట్ చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇండోర్ స్టేడియానికి రూ.లక్ష విరాళం

ముప్కాల్, ఏప్రిల్ 11 : ముప్కాల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం కోసం తనవంతు సహాయంగా గురువారం రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్ రూ.లక్ష అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య యువజన సంఘం సభ్యులు సంతోష్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో జాతీయ క్రీడాకారుడు కె.గంగాధర్, పీడీ రాజ్‌కుమార్, గంగారెడ్డి, దినేష్, ప్రవీన్, నవీన్, హరిష్, తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- డీసీవో శ్రీనివాస్‌రావు

మోర్తాడ్, ఏప్రిల్ 11: ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీసీవో శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో పది సొసైటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధాన్యం కంట వేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్యదర్శులకు సూచించారు. రైస్‌మిల్లులో ట్రక్కు సీట్లను వెంట తీసుకువచ్చి ఓపీఎం ఎస్‌లో త్వరితగతిన ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ మోర్తాడ్ క్లస్టర్ అధికారి ఎం.శ్రీనివాస్, మానిటరింగ్ అధికారి నర్సింగ్‌రావు, వివిధ సొసైటీల కార్యదర్శులు, సొసైటీ సిబ్బంది, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీవో శ్రీనివాస్‌రావు

ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



మహాత్మజ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

సుభాష్‌నగర్,ఏప్రిల్ 11: భారతదేశంలో బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పూలే విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గందమాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు అనేక సామాజిక ఉద్యమాలను నడిపి బడుగు బలహీన వర్గాల కుల కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. దేశంలో మహిళలకు చదువు నిరాకరిస్తున్న ఆనాడు మొట్టమొదటి పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు విద్యను అందించారని గుర్తు చేశారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి మహిళలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారని అన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంతోష్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు శివ మాదిగ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో...

మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో నగరంలోని వినాయక్‌నగర్‌లోగల జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి జరిగినప్పుడే ఈప్రజాస్వామ్య రాజ్యంలో స్వేచ్ఛ స మానత్వ సౌభ్రాతృత్వం పెంపొందించబడుతాయని అన్నారు.ఈకార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, కేంద్రబాధ్యులు పోల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు దినేష్‌బాబు, ఉమాకిరణ్, ప్రమోద్ పాల్గొన్నారు.

మోపాల్:మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా గురువారం మోపాల్ మండలం పద్మశాలీ సంఘం అధ్యక్షుడు రచ్చ ఆనంద్, కార్యవర్గ సభ్యులు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను మరువలేనివని కొనియాడారు. ఆయన చూపిన అడుగు జాడల్లో మనమందరం నడుచుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మోపాల్ మండల పద్మశాలీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిబాపూలే, సావిత్రిబాయిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. సాంఘిక దురాచారాలపై జ్యోతిబాపూలే పోరాడాలని, స్త్రీవిద్య కోసం ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. సావిత్రిబాయి జ్యోతి బాపూలేసైతం భర్త అడుగు జాడల్లో నడుస్తూ బహుజన వాడలకు వెళ్లి స్త్రీలను విద్యావంతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాల మహనాడు అధ్యక్షులు మిర్జాపూర్ చిన్న సాయన్న, ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ సర్పంచ్ పత్తిలక్ష్మణ్, విండో అధ్యక్షులు కూచిసిద్దు, నాయకులు బర్ల మధు, శ్రీనివాస్, కప్పగణేష్, హాగిర్‌రావు పటేల్ పాల్గొన్నారు.

రుద్రూరు: రుద్రూరు మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం బీజేపీ పార్టీ కార్యాలయంలో రుద్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్రూరు మండల అధ్యక్షులు అలపాటి హరికృష్ణ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే నిరుపేదలైనటువంటి ప్రజలందరూ విద్యావంతులు కావాలని సంకల్పంతో పేద ప్రజలందరినీ విద్యా వైపు మళ్ళించిన మహా ఘనుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కుమ్మరి గణేష్, విజయ్, శంకర్, సాయబ్రావు, నితిన్, మహేందర్, వెంకటేష్, రుద్రూరు మండల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని గురువారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆశాదీపమై అక్షర జ్యోతిని వెలిగించిన మహోన్నత వ్యక్తి జ్యోతిభాపూలే అని కొనియాడారు. భావిభారత నిర్మాణం కోసం కలలు కన్న పూలే ఆదర్శమూర్తి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నందన్, సాయి, సమీర్, కృష్ణ, బాల్‌రాజ్ భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: సమాజంలో అణగారిన వర్గాల వారి సంక్షేమం కోసం, స్త్రీల ఉద్ధరణ కోసం మహాత్మ జ్యోతిబా పూలే ఎంతో కృషి చేశారని పీఆర్‌టీయూ జిల్లా నాయకులు ఇల్తెపు శంకర్, మాజీ రైలు సమన్వయ సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్ అన్నారు. గురువారం సాలూర మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వద్ద మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కొనియాడారు. మహిళ ఉద్ధరణ కోసం కృషి బాలిక విద్యను ప్రోత్సహించారన్నారు. అణగారిన కులాల ప్రజలకు సమాన హక్కులు అందించడానికి ఆయన సత్యశోధక్ స్థాపించారని సమసమాజ స్థాపనకు ఆయన చేసి కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, గ్రామ పెద్దలు కేజీ గంగారాం, గాండ్ల రాజేశ్వర్, అల్లె రమేష్, బుయ్యన్ సురేష్, స్వామిగౌడ్, సింగడి పాండు, కన్నె లక్ష్మణ్‌లతో తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని గౌడ్స్ కాలనీలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఏశాల గంగాధర్ మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల వారి కోసం మహాత్మ జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే 198జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంబ్లే విఠల్, మల్లికార్జున్, వ్యాపారే గంగాదర్, ప్రసాద్, ప్రకాష్, కృష్ణ, విజయ్, రామాగౌడ్ పాల్గొన్నారు.

ముప్కాల్: బడుగు బలహీనవర్గాల చదువుకోవడానికి పాఠశాలలను స్థాపించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగిస్తూ ఆయన అడుగు జాడల్లో నడవాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్ అన్నారు. గురువారం ముప్కాల్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాల్య వివాహాలు, వితంతు వివాహాలు ప్రోత్సహించవద్దని, అణగారిన వర్గాల కోసం పాఠశాలను ఏర్పాటు నెలకొల్పి విద్యను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనికేష్ రఘు, పుట్ట రాజేశ్వర్, భూమేశ్వర్; ఆనంద్, నరేష్, రాంరాజ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: వేల్పూర్ మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలను నిర్వహించారు. వేడుకలకు మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి హాజరై జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మాహాత్మజ్యోతిబాపూలే అన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహాత్మలోకోద్ధారణకు ఎంతో పాటుపడ్డాడన్నారు. అణగారిన ప్రజలకు సమాన హక్కులు అందించేందుకు సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేశారని కొనియాడారు. ఇప్పుడు ప్రభుత్వాలు, పార్టీలు మహాత్మ జ్యోతిరావుపూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షుడు పోడెటి శంకర్, కోశాధికారి సుకేష్, మాజీఅధ్యక్షుడు చిల్కకిష్టయ్య, బేతు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

● పలు సంఘాల ఆధ్వర్యంలో..

పట్టణంలోని అంబేద్కరచౌరస్తాలో పలు సంఘాల ఆధ్వర్యంలో గురువారం మహాత్మజ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత, ప్రజా, వామపక్ష, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహాత్మజ్యోతిబా పూలే అట్టడుగు వర్గాల ప్రజల విద్యావ్యాప్తికై 42స్కూళ్ళను ప్రారంభించి విద్యను అందజేశారని, సమాజంలో సామాజిక రుగ్మతలపై నిరంతరం పోరును సాగించారని, సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసి సమాజంలో పెరుకుపోయిన అసమానతలపై తిరుగుబాటు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో సమసమాజ నిర్మాణం దిశగా అడుగులు వేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ మూగ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు శెట్‌పల్లి నారాయణ, అంగరి ప్రదీప్, కుతాడి ఎల్లయ్య, ఎం.రాజన్న, అర్గుల్ సురేష్, జంగం అశోక్, ఎల్‌టి. కుమారస్వామి, సుంకే శ్రీనివాస్, తెడ్డు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని గురువారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆశాదీపమై అక్షరజ్యోతిని వెలిగించిన మహోన్నత వ్యక్తి జ్యోతిబాపూలే అని కొనియాడారు. భావిభారత నిర్మాణం కోసం కలలు కన్న పూలే ఆదర్శమూర్తి అని ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నందన్, సాయి, సమీర్, కృష్ణ, బాల్‌రాజ్ భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ లీగల్:నిజామాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టు ఆవరణలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతి బాపూలే సమాజంలోని అంటరానితనాన్ని స్త్రీల పట్ల వివక్షత గమనించి దానిని నిరోధించడానికి తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించాడని అన్నారు. పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల కోసం ప్రత్యేకమైన పాఠశాలను ఏర్పాటు చేయడంతో విద్యకు శ్రీకారం చుట్టిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దీపక్, న్యాయవాదులు కేశవ్, పులిజై పాల్, శివాజీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో..



టీయూలో ..



పూలేకు నివాళులర్పిస్తున్న టీఎన్‌జీవోస్ సభ్యులు



ముప్కాల్‌లో..



సాలూరలో..



నివాళులర్పిస్తున్న టీఎస్‌యుటీఎఫ్ నాయకులు



పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు



రుద్రూరులో..



మోర్తాడ్‌లో..



కోటగిరిలో..

ఎంపీగా మరోసారి అర్వింద్ గెలుపుఖాయం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి

జక్రాన్‌పల్లి, ఏప్రిల్11: పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అర్వింద్ గెలుపొందడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని అర్గుల్, మునిపల్లి గ్రామాల్లో బీజేపీ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్ళి ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ప్రజలు మళ్లీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు జైడి గంగారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్గుల్‌లో జ్యోతిబా పూలే జయంతి

జక్రాన్‌పల్లి, ఏప్రిల్11: మండలంలోని అర్గుల్ గ్రామంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మహాత్మజ్యోతి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిలాత్ల మాజీసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోర్త రాజేంధర్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్, సందీప్, రమేష్, శీను, అనుష్, అఖిల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

మోర్తాడ్:మండల కేంద్రంలోని జాతీయరహదారి పక్కన గల జ్యోతిబా పూలే విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. గురువారం జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లారి రాజారాం, కిషన్, దశరథ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

జక్రాన్‌పల్లి, ఏప్రిల్11: మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ పండగను ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లీం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జక్రాన్‌పల్లి,అర్గుల్, బ్రహ్మణ్‌పల్లి,తొర్లికొండ, మునిపల్లిల, లక్మాపూర్, కొలిప్యాక్, కలిగోట్, పడకల్, కేశ్‌పల్లి, సికింద్రాపూర్ గ్రామాలలో ముస్లీం సోదరు లకు వివిధ పార్టీ నాయకులు రంజాన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ఈద్గాల వద్ద వివిధపార్టీల నాయకులు ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కోస్లి అలీసాగర్ కాలువలో మహిళ మృతదేహం లభ్యం

● సంఘటన స్థలాన్ని పరిశీలించిన నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ, ఎస్ఐలు ● మృతురాలు బోర్గాంకు చెందిన చంద్రకళగా గుర్తింపు

నవీపేట,ఏప్రిల్11: మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని భరత్ నగర్ తండా సమీపంలో ఉన్న అలీసాగర్ ప్రధాన కాలువలో గురువారం మహిళ మృతదేహం లభ్యమైందని నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ సతీష్ కుమార్ తెలిపారు. మృతురాలు రెంజల్ మండలం బోర్గాంకు చెందిన పెంటేవార్ చంద్రకళ(46)గా గుర్తించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉపాధి హామీ పనికి వెళ్లిన చంద్రకళ మధ్యాహ్నం ఇంటికి వచ్చిందని అనంతరం బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదని సీఐ పేర్కొన్నారు. మృతురాలి కుమార్తె సంగీత తన తల్లికి ఫోన్ చేయగా బయట ఉన్నానని కొద్దిసేపు ఆగి ఇంటికి వస్తానని పేర్కొనట్లు సీఐ తెలిపారు. సాయంత్రం సమయంలో తిరిగి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చిందని అన్నారు. గురువారం కోస్లీ పంచాయతీ పరిధిలోని భరత్‌నగర్ తండా సమీపంలో ఉన్న అలీసాగర్ ప్రధాన కాలువలో చంద్రకళ మృతదేహం లభ్యమైందని ఆమె తల వెనుక భాగంలో గాయం ఉందని సీఐ పేర్కొన్నారు. ప్రస్తుతం అలీసాగర్ కాలువలో నీటి ప్రవాహం లేనప్పటికీ కొద్దిపాటి నీరు నిలిచి ఉండగా అందులో ఆమె మృతదేహం లభ్యమైందని సీఐ వివరించారు. చంద్రకళ తలకు గాయం ఉన్నందున గుర్తు తెలియని



కోస్లీ అలీసాగర్ కాలువలో మహిళ మృతదేహం లభ్యం

వ్యక్తులు ఆమెను కొట్టి చంపి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసినట్లు ఆయన వివరించారు. మృతురాలికి భర్త మారుతి, కుమార్తె సంగీత ఉన్నారని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీపేట ఎస్ఐ యాదగిరి గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

‘రైతులను మోసం చేసిన విత్తన కంపెనీలపై చర్యలు తప్పవు’

● రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి



కోటగిరిలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కోటగిరి,ఏప్రిల్11: రాష్ట్రంలోని రైతులను విత్తనాల పేరుతో మోసం చేసిన కంపెనీలపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో గురువారం మైనారిటీ సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షహీద్ తన స్వగృహంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా సీడ్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఇటీవల కోటగిరి మండల కేంద్రంలో రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలు అందించిన కంపెనీపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని రెండు రోజుల్లో ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. రైతులు పొద్దు తిరుగుడు పంటను దళారులకు అమ్మి మోసపోద్దని సూచించారు. పొద్దు తిరుగుడు పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టం మనోహర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షహీద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బీమా చెక్కుల అందజేత

మెండోర, ఏప్రిల్11: ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమాయోజన పథకం కింద అర్హులైన బాధిత కుటుంబసభ్యులకు ప్రమాదబీమా చెక్కులను బుస్సాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రిజినల్ మేనేజర్ రామారావు బాధిత కుటుంబసభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బోజేందర్, రాజన్న, ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందడంతో మృతులు గతంలో బ్యాంకులో ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పథకంలో రూ.436చెల్లించి ఈ పథకంలో నామిని ఉన్న వారి కుటుంబసభ్యులకు రూ.2లక్షల ప్రమాదబీమా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌మేనేజర్ రాజేశ్వర్‌గౌడ్, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హెగ్డోలిలో కుస్తీపోటీలు



హెగ్డోలిలో తలపడుతున్న కుస్తీవీరులు

కోటగిరి,ఏప్రిల్11: పొతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో గురువారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఉగాది అయిన రెండు రోజల తర్వాత గ్రామంలో కుస్తీపోటీలను నిర్వహించడం ఆనవాయితీ. కుస్తీపోటీలను గ్రామ వతన్‌దార్ ఉమాకాంత్ దేశాయ్ ప్రారంభించారు. పలు గ్రామాల నుండి కుస్తీవీరులు తరలివచ్చి పోటీలలో పాల్గొని తమ సత్తాను చాటారు. గెలుపొందిన కుస్తీవీరులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హెగ్డోలి శంకర్, రాంబాబు, వెంకాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరిన టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 11: టీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఉద్యమకారుడు కమ్మర్‌పల్లికి చెందిన చింత శ్రీకుమార్ గురువారం ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ మెట్‌పల్లి వెలుతు కమ్మర్‌పల్లిలో కొద్దిసేపు ఆగారు ఈ సందర్భంగా బీ.ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ అద్వర్యంలో చింత శ్రీకుమార్‌తో పాటు పలువురు యువకులు పార్టీలో చేరగా వారికి పార్టీ ఖండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అసెంబ్లి కన్వీనర్ మల్కన్న గారి మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రేంజర్ల గంగారాం, మండలపార్టీ అధ్యక్షుడు కట్ట సంజీవ్, కార్యకర్తలు చింత ప్రవీన్, రెంజర్ల గంగాధర్, కొత్తపల్లి అరుణ్, భాస్కర్, హరీష్, సుభాష్, సంతోష్‌అన్నం గణపతిరాం,బీజేపీ నాయకులు, కర్యకర్తలు పాల్గొన్నారు.



బీజేపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ధర్మపురి అర్వింద్


ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్గొండలో ఎడ్ల బండ్ల ప్రదర్శన

రాజంపేట, ఏప్రిల్ 11: మండలంలోని ఆర్గొండ గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకుని మూడు రోజుల పాటు దేవాలయాల చుట్టు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తారు. మొదటి రోజు బసవేశ్వరాలయం, రెండో రోజు గ్రామదేవతలకు, మూడో రోజు సంగమేశ్వరాలయల చుట్టు ఎడ్లబండ్ల ప్రదక్షిణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మూడో రోజు రాత్రి బస్వన్నపల్లి, ఆర్గొండ గ్రామాల ఆధ్వర్యంలో బసవేశ్వర గుట్ట ఆలయంలో పల్లకిసేవా అగ్నిగుండాలు, భజన కార్యక్రమాలు అన్నసంతర్పణ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు నారాగౌడ్ రాజీనామా

కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 11: భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు గొట్టిముక్కల నారాగౌడ్ రాజీనామా చేస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన వ్యక్తిగత కారణాలతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని పార్టీలో తనకు సహకరించిన ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప విషయం

బిచ్కుంద, ఏప్రిల్ 11: చలి వేంద్రం ద్వారా ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప విషయమని బిచ్కుంద ఎస్‌ఐ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో భూమి ఫౌండేషన్ ద్వారా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయగా మాజీ సొసైటీ ఛైర్మన్ కి.శే సాయిలు జ్ఞాపకార్థం విఠల్ నెలవారి ఖర్చులు ఇవ్వనున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మంచి కార్యక్రమాలు ఎవరు చేపట్టినా అభినందించడంతో పాటు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని ఎస్‌ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగాధర్, లయిన్స్‌క్లబ్ కంటి వైద్యుడు ఓం ప్రకాష్, ఫౌండేషన్ అధ్యక్షుడు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు నూతన కార్యవర్గం ఎన్నిక

దోమకొండ, ఏప్రిల్ 11: మండల కేంద్రంలోని పలుగడ్డ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తేల్ల నాగయ్య, ఉపాధ్యక్షుడిగా కంశెట్టి హన్మయ్య, కోశాధికారి కూర రాంచంద్రం, సెక్రెటరి కంశెట్టి లింబాద్రిలను ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కూర సంతోష్, కూర చంద్రం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'ఆరోపణలు చేస్తే సహించం'

భిక్కనూరు, ఏప్రిల్ 11: కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌పై అసత్యపు ఆరోపణలు చేస్తే నాలుక చీరేస్తామని భిక్కనూరు బీఆర్‌ఎస్ నాయకులు హెచ్చరించారు. గురువారం భిక్కనూరులో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంప గోవర్ధన్‌పై ఇష్టం వచ్చినట్లు ఆరోపనలు చేస్తున్నారని, కామారెడ్డిలో ఎక్కడైనా గంప గోవర్ధన్ కబ్జా చేసినట్లు నిరూపిస్తే వాటిని పేద ప్రజలకు పంచుతామన్నారు. ఒకవేళ నిరూపించకపోతే ముక్కు నేలకు రాసి గంప గోవర్ధన్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీంరెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మిగితా నాయకులు నోటిని అదుపులో పెట్టుకోవాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అత్తెల్లి శ్రీనివాస్, అందె మహేందర్‌రెడ్డి, భూంరెడ్డి, తునికి వేణు, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 11: ప్రముఖ పారిశ్రామికవేత్త నాగులగామ వెంకన్నగుప్త తాడ్కోల్ రోడ్డులో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ దాదాపు 25 సంవత్సరాలుగా వేసవిలో ఉచితంగా అంబలిసేవ అందిస్తున్న పారిశ్రామికవేత్త వెంకన్నగుప్త దాతృత్వం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన అంబలిని తాగారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి, సొసైటీ ఛైర్మెన్ ఏర్వాల కృష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ జంగం గంగాధర్, మోహన్‌నాయక్, గోపాల్‌రెడ్డి, నిఖిల్, రాజేశ్వర్, వెంకటేశ్, శ్రీనివాస్, నాయకులు తదితరులున్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

లింగంపేట, ఏప్రిల్ 11: మండలంలోని కొండాపూర్ తండాలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిబూడిదయిన మూడు గుడిసెల బాధితులను గురువారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పరామర్శించారు. బాధితులను ఆదుకుంటానని ఆయన తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వారికి ఇళ్లు నిర్మించి ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్ నాయకులు ఉన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 11: జుక్కల్ మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జుక్కల్ గ్రామానికి చెందిన మారుతి, విఠల్, సాయికర్ణ సహకారంతో ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు వచ్చి చలి వేంద్రంను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అస్పత్‌వార్ వినోద్, రమేష్ దేశాయ్, దేవిదాస్, లక్ష్మణ్, తుకారాం, ఖండేరావ్, సాయినాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు


బాన్సువాడలో ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

నాగిరెడ్డిపేట: మండలంలో ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ పండుగ) వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ముస్లింలు ఉదయాన్నే వేకువ జామున లేచి గుసుల్ స్నానం ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు వెళ్లి సామూహిక నమాజ్ ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని ఈద్గాలో ఇమాం సూఫీ షా మహ్మద్ షరీఫోద్దీన్ శత్తారిఉల్ ఖాద్రీ నామాజ్ ప్రార్థనలు చదివించారు. నమాజ్ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు కుల మతాలకు అతీతంగా ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

పెద్ద కొడప్‌గల్: పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంతో పాటు, మండలంలోని ఆయా గ్రామాల్లో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరినొకరు అలాయ్ బలాయ్ తీసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అక్కడి నుంచి ఇళ్లకు చేరుకుని తీపి వంటకాలు ఆరగించారు. నెల రోజుల పాటు కఠినమైన దీక్షలు ఆచరించి బుధవారం సాయంత్రం ఆకాశంలో చంద్రుడు కనబడగానే గురువారం రంజాన్ పండుగను జరుపుకున్నారు. జుక్కల్ మండల కేంద్రంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావ్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దృష్టిలో అంతా సమానమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కార్యకర్తల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

బాన్సువాడ టౌన్: బాన్సువాడ ఈద్గాలో ముస్లింలు మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి ఈద్గా చేరుకుని ముస్లింలను కలుసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మజీద్ కమిటీ సభ్యులు ఏనుగు రవీందర్‌రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహరిల్ శ్రీనివాస్, పాత బాలకృష్ణ, ప్రతాప్‌సింగ్, మాసీని శ్రీనివాస్‌రెడ్డి, ఖాలేక్, అన్వర్, అఫ్రోజ్, తన్ను, అక్బర్, రహీం, గణేష్, కొత్తకొండ భాస్కర్, నార్ల సురేష్ తదితరులున్నారు.

బాన్సువాడ: రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు గురువారం పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి కాసేపు ప్రార్థనలు చేసి సరదాగా ముచ్చటించారు. అనంతరం జమామజీద్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.

బీర్కూర్: బీర్కూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లోని ఈద్గాల వద్దకు చేరుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఈద్గాల వద్దకు చేరుకుని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లింలు తమ బంధువులు, స్నేహితులను తమ ఇళ్లకు ఆహ్వానించి ప్రత్యేకంగా తయారు చేసిన తీపి పదార్థాలను తినిపించారు.

దోమకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. దర్గాలో ప్రార్థనలు చేశారు. వివిధ పార్టీల నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఐరేని నర్సయ్య, పిరంగి రాజేశ్వర్, కుంచాల శేఖర్, రావులపల్లి నర్సారెడ్డి, నల్లపు శ్రీనివాస్, గజవాడ శ్రీకాంత్, బుర్రి రవి, బొమ్మెర శ్రీనివాస్, షమ్మీ, షాదుల్లా, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

గాంధారి: మండలంలో రంజాన్ పండుగను ముస్లిలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో రంజాన్ పండుగ నిర్వహించారు.


బాన్సువాడలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పోచారం

బిచ్కుంద: రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి, సదాశివనగర్, కల్వరాల్, ధర్మారావుపేట్ గ్రామాలలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లింలు ఉదయాన్నే కొత్తబట్టలు ధరించి ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తర్వాత ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్‌ముబారక్ తెలియజేసుకున్నారు. అనంతరం బంధు మిత్రులతో కలిసి విందు భోజనాలు చేశారు.

తాడ్వాయి: మండలంలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. మండలంలోని చందాపూర్, బ్రహ్మణపల్లి, కృష్ణాజీవాడి, ఎర్రాపహాడ్, నందివాడ తదితర గ్రామాల్లో ముస్లింలు మసీదుల వద్ద ప్రార్థనలు నిర్వహించారు.

లింగంపేట: మండలంలో ముస్లింలు పవిత్ర రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రార్థన స్థలాలకు కుటుంబ సభ్యులతో తరలివెళ్లి ప్రార్థనలు చేశారు. నూతన వస్త్రాలు ధరించి ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగలో పాల్గొన్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ఈద్గామ్‌లోని ఈద్గాతో పాటు పలు ప్రాంతాల్లోని మసీద్‌లలో ప్రార్థనలు చేశారు. ప్రజలపై అల్లా కటాక్షం ఉండాలని సుఖశాంతులతో జీవనం గడపాలని వారు ఆకాంక్షించారు. తరువాత మిత్రులు, బంధువులను కలిసి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్ ఖదీర్, ఫరూఖ్, వాహేబ్, ఇబ్రహీం, ఫతీయొద్దీన్‌లతో పాటు ఇమామ్‌లు భక్తులు ఉన్నారు.


జుక్కల్‌లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



దోమకొండలో..


లింగంపేటలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు


గాంధారిలో..



కామారెడ్డిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని గురువారం బాన్సువాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఏఎస్ఆర్ ఫౌండేషన్, మహాత్ముల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీ వసతి గృహంలో పూలే జయంతి నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సమాజంలో వెనకబడిన ప్రతీ ఒక్కరి గురించి పోరాడిన నాయకుడన్నారు. అగ్రవర్ణ పేదల కోసం, వితంతువులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రతీ ఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని గుర్తు చేశారు. అంతేకాకుండా బాల్యవివాహాలు, నిరక్షరాస్యత నిర్మూలనలో కీలక పాత్ర పోషించారన్నారు. నేటి సమాజం పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని, వారి చూపిన మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ మోహరిల్ శ్రీనివాస్, సంతోష్, రవి, మహాత్ముల కమిటీ అధ్యక్షుడు పోశీరాం, పాండురంగం, సతీష్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు ప్రవీణ్‌గౌడ్, నిఖిల్, రాఘవ, సాయి, కిరణ్, పవన్ తదితరులున్నారు.

దోమకొండ: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, గొట్టిముక్కల గ్రామంలో ఎస్సీ సంఘం కల్యాణ మండపంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఐరేని నర్సయ్య, నల్లపు శ్రీనివాస్, మధు, గోపాల్‌రెడ్డి, భోలేశ్వర్, రవీందర్, రాము, రమేష్, స్వామి, పరశురాం, లింగం, రాజయ్య, సురేష్, స్వామి, రాకేష్, శివశంకర్, స్వామి, ప్రకాశ్, నరేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని ఆయా గ్రామాల్లో జ్యోతిబా పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జ్యోతిబా పూలే చిత్రపటానికి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్, బీసీ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిబా పూలే సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, అంబేద్కర్, బీసీ, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్: జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహానికి ఆయా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. టీఎన్‌జీవోస్, టీపీటీఎఫ్, బీసీ విద్యార్థి సంఘం, తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు బహుజనులకు విద్యను చేరువచేసేందుకు తీసుకున్న అనేక రకాల చర్యలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉపాధ్యక్షుడు చక్రధర్, ఆయా సంఘాల, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కామారెడ్డిలో జ్యోతిబా పూలే విగ్రహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న టీఎన్‌జీవోస్ సభ్యులు

తాడ్వాయి: మండలంలో జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని దేమికలాన్, ఎర్రాపహాడ్, నందివాడ, కృష్ణాజీవాడి, బ్రహ్మాజీవాడి, తాడ్వాయి తదితర గ్రామాల్లో పూలేకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ జ్యోతిబా పూలే మార్గంలో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


బాన్సువాడలో..


దోమకొండలో..


తాడ్వాయిలో..

కాంగ్రెస్‌లో చేరిన భిక్కనూరు, అంతంపల్లి ఎంపీటీసీలు


కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపీటీసీలు

భిక్కనూరు, ఏప్రిల్ 11: మండలంలోని భిక్కనూరు, అంతంపల్లి గ్రామ ఎంపీటీసీలు ఉప్పల బాబు, మంజుల సంజీవరెడ్డి గురువారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం షబ్బీర్‌అలీ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్‌షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, అందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్ద కొడప్‌గల్: జుక్కల్ మండలంలోని కేంరాజ్ కల్లాలి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు గురువారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. దీంతో పాటుగానే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెడుతుందని తెలిపారు. రానున్న రోజులలో జుక్కల్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడమే తన లక్ష్యమని తోట వెల్లడించారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- ప్రాజెక్ట్(జడ్)
శాంతి	- టిల్ స్క్వేర్
ప్రియా 70	- ది ఫ్యామిలీ స్టార్

బాన్సువాడ

మహేశ్వరి	- ది ఫ్యామిలీ స్టార్
వెంకటేశ్వర	- లవ్‌గురు

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

